సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 10 మే 2024 పేజీలు 8

### తెలంగాణ కోసం తెగించి

# కొట్లాడేది బీఆర్ఎస్సే

- మోడీ చేసిన అభివృద్ధి ఏమీ లేదు
- పదేళ్లలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచారు
- బీజేపీ, కాంగ్రెస్‌తో లాభం లేదు
- తెలంగాణ కోసం తెగించి కొట్లాడేది బీఆర్ఎస్సే
- కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా నివేదితను, మల్కాజ్ గిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలి
- బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కేటీఆర్
- యువ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; పదేళ్ల కింద మోదీ ఇచ్చిన హామీలేవీ అమలు కాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. హామీలు అమలు చేయకుండా యావత్ దేశం చెవిలో పువ్వులు పెట్టారని ఎద్దేవా చేశారు. ఇది వరకు ఇచ్చిన హామీలకే గ్యారెంటీ లేదు కాబట్టి ఇప్పుడు చెప్పే మాటలకు ఏం గ్యారెంటీ ఉంటుందని ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధర తగ్గినా మోదీ మాత్రం పెట్రోల్, ధరలు తగ్గించకుండా డబుల్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి 30 లక్షల కోట్ల రూపాయలు ప్రజల నుంచి వసూలు చేశారని ధ్వజమెత్తారు. అలా వసూలు చేసిన 30 లక్షల కోట్ల రూపాయల నుంచి 14.5 లక్షల కోట్లు అంబానీ, అదానీల రుణాలను మాఫీ చేశారని తేల్చిచెప్పారు. తన మాటలు నిజం కాదని బీజేపీ నేతలు చెబితే.. తాను రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై సవతితల్లి ప్రేమ చూపుతోందని ఫైరయ్యారు. కులం, మతం ఆధారంగా ఓటేయొద్దని కోరారు. కాబట్టి తెలంగాణ కోసం తెగించే కొట్లాడే బీఆర్ఎస్ కే మద్దతివ్వాలని కోరారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఇంపీరియల్ గార్డెన్స్ లో నిర్వహించిన బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనం (యూత్ కనెక్ట్ మీటింగ్) లో కేటీఆర్ పాల్గొన్నారు. అటు సీఎం రేవంత్ రెడ్డి చెప్పే మాటలు ఓ స్త్రీ రేపు రా అన్న పద్ధతిలో ఉన్నాయని కేటీఆర్ మండిపడ్డారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్లు హామీల అమలు గురించి రేవంత్ రెడ్డి నెలలు, తారీఖులు చెబుతున్నారని చురకంటించారు. రేవంత్ పాలనలో కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఉన్న ఇండస్ట్రీలు తరలిపోతున్నాయని కేటీఆర్ ధ్వజమెత్తారు. మిగతా 2లో



### ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ ప్రచారానికి

# దూరంగా క్యాడర్

- ఒంటి చేత్తో ప్రచారం చేస్తున్న దేవిరెడ్డి
- ఎమ్మెల్యే వస్తేనే కదులుతున్న క్యాడర్
- పార్టీకి దూరమవుతున్న నాయకులు
- పార్టీ మనుగడ కష్టమవుతుందన్న కార్యకర్తలు, ఉద్యమ కారులు
- పార్టీ అస్థిత్వాన్ని కోల్పోతున్న ఉద్యమ గడ్డ
- అధిష్టానం దృష్టి సారించాలంటున్న మేధావులు, అభిమానులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ మలి దశ ఉద్యమానికి కేంద్ర బిందువు అయిన ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపిల ప్రచారం విస్తృతంగా సాగుతుండగా ఉద్యమ పార్టీ అయిన బీఆర్ఎస్ ప్రచారం మాత్రం మొక్కుబడిగా సాగుతుంది. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని డివిజన్లలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి వస్తేనే క్యాడర్ కదులుతు ప్రచారంలో పాల్గొంటున్నారు తప్పితే సొంతంగా పార్టీ కోసం పార్టీ అభ్యర్థి కోసం ప్రచారం చేయడం లేదనే విమర్శలు మిగతా 2లో

# మల్కాజిగిరి ఎన్నికల బరిలో కాంగ్రెస్ అభ్యర్థి



- జీరో ట్రాఫిక్ -రోడ్లు -డ్రైనేజీ తొలి ప్రాధాన్యత
- సక్సెస్ 6 గ్యారెంటీలకు తోడు పాంచ్ న్యాయ్ జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టో
- పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ
- మాల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి స్పెషల్ మేనిఫెస్టో

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు స్పెషల్ మేనిఫెస్టో రిలీజ్ చేశారు. తాను ఎంపీగా గెలిస్తే నియోజకవర్గ ప్రజలకు ఏం చేయబోతున్నాననేదాని పత్రం విడుదల చేశారు. ప్రధానంగా ట్రాఫిక్ రద్దీకి చర్యలు, డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో అదే రిజల్టు రిపీట్ చేయాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ప్రజలు ఆకర్షితులు కావటంతో.. అదే ఊపులో పార్లమెంట్ ఎన్నికల్లో పాంచ్ న్యాయ్ పేరిట కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను ప్రకటించింది. ఇక విభజన హామీలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, పసుపుబోర్డు, రైల్వే ప్రాజెక్టుల తదితర 23 అంశాలతో తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. ఇక అభ్యర్థులు కూడా తమ తమ నియోజకవర్గాలకు స్పెషల్ మేనిఫెస్టోను ప్రకటిస్తున్నారు.తాజాగా.. మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పట్నం సునీతా మహేందర్ రెడ్డి.. నియోజకవర్గ ప్రజలకు స్పెషల్ మేనిఫెస్టోను ప్రకటించారు. నియోజకవర్గంలో మురుగునీటి శుద్ధి ప్లాంట్లను అందుబాటులోకి తెస్తామన్నారు. కాలుష్య నియంత్రణకు గ్రీన్ ఇండస్ట్రీలు నెలకొల్పటంతో పాటు కాలుష్య కారక పరిశ్రమలను మూసివేస్తామన్నారు. రోడ్ల మరమ్మతులు, విస్తరణ, లింకు రోడ్ల అభివృద్ధి అండర్పాస్, ఫ్లైఓవర్లు నిర్మించి ట్రాఫిక్ రద్దీ లేకుండా చూస్తామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో యాంటీ-ఫ్లడ్డింగ్ మౌలిక వసతుల కల్పన ఏర్పాటు చేస్తామన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మిగతా 2లో

# ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ ప్రచారానికి దూరంగా క్యాడర్

**మొదటి పేజీ తరువాయి :**వస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి అన్ని విధాలుగా సహకరించిన నాయకులు, కార్యకర్తలు ప్రస్తుతం పార్లమెంట్ పార్లమెంట్ ఎన్నికలు వచ్చే సరికి స్థబ్దుగా ఉన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరి పట్నం గెలుపుకోసం తీవ్ర కృషి చేస్తుండగా నియోజకవర్గంలోని మాజీ కార్పోరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు సైతం పార్టీ ప్రచారానికి దూరంగా ఉండడం పట్ల బిఆర్ఎస్ కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అంతా తామై అన్నింటికి ముందున్ననాయకులు అధికారం కోల్పోయిన వెంటనే పార్టీని పట్టించుకోకపోవడం హేయమైన చర్య అంటు నాయకుల తీరుపై కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ప్రచారానికి దూరంగా ఉండడం, సమావేశాలు, సమీక్షలు నిర్వహించకపోవడం వల్ల పార్టీ మరింత బలహీనపడే అవకాశం ఉందని పలువురు కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని, ఉన్న క్యాడర్ ను కూడా కాపాడకోకపోతే ఉద్యమ కేంద్రమైన ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని కేసీఆర్ అభిమానులు వాపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికలలో గెలుపు ఓటములు ఎలా ఉన్నా సరే పార్టీ లక్ష్యాలు, సద్దాంతాలు, ఉద్యమ నేత కేసీఆర్ అందించిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ప్రచారం కోసం, పార్టీ పటిష్టత కోసం ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలకు ఉన్నా కూడా నాయకత్వం సరైన మార్గ దర్శకాలు అందించడం లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన ఎల్బీనగర్ నియోజకవర్గంపై పార్టీ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని పార్టీ కార్యకర్తలు, ఉద్యమ కారులు, కేసీఆర్ అభిమానులు కోరుతున్నారు.

# తెలంగాణ కోసం తెగించి కొట్లాడేది బీఆర్ఎస్సే

**మొదటి పేజీ తరువాయి :** బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అద్భుతంగా అభివృద్ధి చెందిందని కేటీఆర్ గుర్తుచేశారు. యాదాద్రి లాంటి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి ఆగిపోయిందని దుయ్యబట్టారు. ప్రజలంతా కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని గుర్తుచేస్తున్నారని స్పష్టం చేశారు. కాబట్టి నచ్చిన నాయకుడికి ఓటేయాలంటే యూత్ అంతా ఓటింగ్ లో పాల్గొనాలన్నారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న, మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఓటు వేసిన అనంతరం వీవీ ప్యాట్ స్లిప్పులను కూడా చూసుకోవాలని కేటీఆర్ సూచించారు. ఈ యువ ఆత్మీయ సమ్మేళనానికి అద్భుత స్పందన లభించింది. అంచనాలకు మించి యూత్ ఈ మీటింగ్ కు తరలివచ్చారు. ఈ యువ ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నతో పాటు మాజీమంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోక్ నాథ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, ఆకుల హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో కనిపించని బీఆర్ఎస్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లో బీఆర్ఎస్ ప్రచారంలో వెనుకబడింది. కమలం ,హస్తం పార్టీలు ప్రచారంతో హోరెత్తిస్తుంటే.. కారు మాత్రం కనబడకుండా పోయింది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉన్న హిమాయత్ నగర్ బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట. ఈ పార్టీ నుంచి గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ లో చేరడంతో డివిజన్లో పార్టీని నడిపించే నాయకుడు కరువయ్యాడు. సికింద్రాబాద్ అసెంబ్లీ నుంచి గెలిచిన పద్మారావు గౌడ్ ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ తరఫున సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. కానీ తన తరుపున డివిజన్లో ప్రచారం చేసే నాయకులే కరువయ్యారు. ఈ డివిజన్లో కారు పార్టీకి మాజీ కార్పొరేటర్ ఉన్న... అతన్ని వాడుకోవడంలో అభ్యర్థి విఫలం అయినట్లుగా సొంత కార్యకర్తలే అనుకుంటున్నారు. డివిజన్లో బీసీ ఓటర్లు ప్రధానంగా ఉన్న వారిని బీసీ నేత పద్మారావు గౌడ్ వైపు మళ్ళించడంలో బీఆర్ఎస్ నేతలు విఫలమవుతున్నారు. అభ్యర్థి పద్మారావు గౌడ్ సైతం హిమాయత్ నగర్ మీద ఆశలు వదులుకున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఈ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ దాటికి మిగిలిన పార్టీలు విలవిలలాడుతున్నట్లు సమాచారం. ఎందుకంటే డివిజన్లో సిట్టింగ్ కార్పొరేటర్ మహాలక్ష్మి, సీనియర్ నాయకులు రామన్ గౌడ్ లు ఉండడం. వీరిరువురు క్యాడర్ కు కెప్టెన్ గా వ్యవహరిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బిజెపి ఏమో.. డివిజన్లో ఏర్పడిన గ్రూపులతో , ఆ నాయకుల బెదిరింపులతో ప్రచారం కాస్త నత్త నడకన సాగుతున్నట్లు తెలిసింది . ఎటొచ్చి కారు మాత్రమే కంగారులో పడినట్లు సమాచారం. బలమైన క్యాడర్ ఉన్న నాయకుడు కరువై చుక్కానులేని నావల కార్యకర్తలు పక్క పార్టీల పంచన చేరుతున్నట్లు వినికిడి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ లు మాత్రం వివిధ సభల్లో సికింద్రాబాద్ గెలిచామని ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ కిందిస్థాయిలో చూస్తే క్యాడర్కు అభ్యర్థికి మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లుగా డివిజన్లో కనపడుతుంది. ప్రచారం చివరి అంకానికి చేరిన.. పార్టీని గెలిపించాలనే స్ఫూర్తి మాత్రం ,డివిజన్ నాయకుల్లో లేకపోవడం బాధాకరం. ఉద్యమకారుడు, కెసిఆర్ కు అత్యంత ఆప్తుడైన పద్మారావు మాసు లీడర్ గా గుర్తింపు ఉన్న హిమాయత్ నగర్ లో మాత్రం ప్రచారంలో లేకపోవడం విచారకరమని పలువురుకి ఆందోళన కలిగిస్తుంది. కనుక ఇప్పటికైనా హిమాయత్ నగర్ డివిజన్లోని క్యాడర్ను ప్రచారంలో నిమగ్నం చేయకుంటే, అధిష్టాన నమ్మకం, వమ్ము కాక తప్పదని ఓటర్లు అనుకుంటున్నారు.

## మానవాళి శాంతి, సద్గుణాలను పెంపొందించుకోవాలి : బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాల కృష్ణ శాస్త్రి



నల్లకుంట, మేజర్ న్యూస్: మానవాళి శాంతి, సద్గుణాలను పెంపొందించుకోవాలని దర్శనాలంకార, రాష్ట్రపతి పురస్కార గ్రహీత,మహా మహోపాధ్యాయ బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాల కృష్ణ శాస్త్రి పేర్కొన్నారు.నల్లకుంటలోని శంకరమఠంలో శ్రీ శంకర జయంతి మహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా గురువారం సాయంత్రం విశ్వనాథ గోపాల కృష్ణ శాస్త్రి ఆదిశంకరాచార్యులు-ప్రకరణ గ్రంథములు పై భక్తజనరంజకంగా ప్రవచించారు.మనసులోని కోరికలన్నింటినీ త్యజించి కర్మలను చేయండి,ఆ కర్మల ఫలితాన్ని భగవంతుడికి అంకితం ఇవ్వండి,అలా చేస్తే మనసులోని పాపపు నిల్వలు ప్రక్షాళితమవుతాయని వివరించారు.నిత్యం వేద పారాయణం చేయడం ద్వారా ఉపనిషత్తుల భావాలను తెలుసుకోవచ్చునని తెలిపారు. శంకరమఠం శాఖాధిపతి కె.కృష్ణారావు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.అనంతరం నరేంద్ర సారధి బృందం ఆలపించిన కర్ణాటక గాత్ర కచేరి కమనీయంగా సాగింది.

## నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే తమ లక్ష్యం - ఎమ్మెల్యే అభ్యర్థి రాజ హంస



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలలో మాజీమంత్రి దివంగిత శ్రీనివాస్ రావు కూతురు రాజహంస ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈరోజు కార్ఖానాలో ఎన్నిక ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ తండ్రి సేవానిరతి కలిగిన దళిత నాయకుడు అని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో 1979 నుండి 1989 వరకూ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా, మంత్రి గా, ఎంతో మంది అపన్నులకు సాయం చేసిండు అని పేర్కొన్నారు. ప్రజలకు ఎంతో మేలుగా పని చేసిన తండ్రి లాగానే కంటోన్మెంట్ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతోనే పోటీ చేస్తున్నట్టు వివరించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే రాజహంస గారి లక్ష్యం. విజిల్ గుర్తుకే ఓటు వేసి తమను గెలిపించాలని అభ్యర్థించారు.

## మల్కాజ్‌గిరి ఎన్నికల బరిలో కాంగ్రెస్ అభ్యర్థి

**మొదటి పేజీ తరువాయి :**అభివృద్ధి చేయడంతోపాటు జేఈఈ, నీట్ తదితర పరీక్షలకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. ప్రతి డివిజన్లో స్మార్ట్ హైస్కూల్ ఏర్పాటుకు కృషి చేస్తానని.. బస్తీ ప్రాంతాల్లో అంగన్వాడీల అభివృద్ధితోపాటు ప్రతి వార్డు, డివిజన్లో పీహెచ్సీలు అందుబాటులోకి తెస్తామన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో నిత్యం వైద్యశిబిరాలు నిర్వహిస్తామన్నారు. చెరువులు, నీటి కుంటలను అభివృద్ధి చేసి చుట్టూ పార్కులను నిర్మిస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వం తరఫున ఇప్పటికే మెట్రో సేవల విస్తరణకు సీఎం హామీ ఇచ్చారని.. కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్ వైపు ఐటీ రంగం విస్తరించడానికి కృషి చేస్తామని సునీతా మహేందర్ రెడ్డి మేనిఫెస్టోలో వెల్లడించారు.

# ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి

### సికింద్రాబాద్ పార్లమెంట్ అఖిలభారత వెనుకబడిన ప్రజల సునామి పార్టీ అభ్యర్థి సిహెచ్ భూపాల్ గౌడ్ అభ్యర్థన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశంలోని సంపదను దోచుకుంటున్న అవినీతి నాయకులను గెలిపించొద్దని అఖిలభారత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ జాతీయ అధ్యక్షులు సిహెచ్ భూపాల్ గౌడ్ అభ్యర్థించారు. ఈ మేరకు బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఉంగరం గుర్తుతో పోటీ చేస్తున్న తనను ఓటర్లు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఓటుకు నోటు తీసుకొని అవినీతిపరులను ఎన్నుకుంటే, దేశంలోని సంపదలూటి అవుతుందని ఆవేదన చెందారు. ఓట్లు కొన్న, అమ్మిన నేరమని ఎలక్షన్ కమిషన్ తెలుపుతున్న విషయం అందరికీ తెలుసునని అన్నారు. స్వచ్ఛమైన ఓట్లతో గెలిచిన వారే ప్రజలను పాలించాలని అన్నారు. బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలన్నీ అవినీతిమయమైపోయాయని గుర్తు చేశారు. బీసీ అభ్యర్థిగా తాను ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు జవాబిదారితనంగా ఉండేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు. గత 75 సంవత్సరాలుగా అగ్రకులాల ఏలుకోడిలో ప్రజాస్వామ్యం చిన్నాభిన్నం అయిందని చెప్పారు. 56% ఉన్న బడుగు బలహీన వర్గాల వారి చేతుల్లోకి రాజ్యాధికారం రావాలని అన్నారు. కనుక తనను ఈ పార్లమెంటు ఎన్నికల్లో సికింద్రాబాద్ అభ్యర్థిగా గెలిపించాలని ఓటరు మహాశయులకు పిలువునిచ్చారు. ఈ సందర్భంగా తన హామీలతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.



సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ లోగల దుర్గ భవాని నగర్, గౌతమ్ నగర్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చౌరస్తా నుండి ఎలక్ట్రికల్ ఆఫీస్ పరిసర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ కి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇన్చార్జ్ ఖైరతాబాద్ నియోజకవర్గం పి విజయ రెడ్.డి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ యాదవ్, మహేందర్, శ్రీనివాస్, వెంకటేష్, యాదయ్య, పద్మ, ప్రియాంక, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు, బీసీ సెల్ అధ్యక్షులు కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్

# సత్కారం




విజయ మాధవి సంస్థ ఆధ్వర్యంలో భరత నాట్యం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది : **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## మతతత్వ బిజెపిని ఓడించండి.. కాంగ్రెస్‌ను గెలిపించండి : యేసు రత్నం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజల మధ్య చీలికలు చేస్తున్న మతతత్వ బిజెపిని ఓడించాలని, నిరంతర ప్రజా సంక్షేమం కోసం పాటుపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాష్ట్ర నాయకులు యేసు రత్నం పిలుపునిచ్చినారు. గురువారం నిజాంపేట్ లోని ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతుగా కొలను హనుమంత్ రెడ్డి, మేయర్ నీలిమ గోపాల్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ కార్యదర్శి పి శ్రీనివాస్, ఆస్కీ యాదయ్యలు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గతంలో బౌరంపేట్ పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇచ్చానని, అది కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజలను ఆదుకున్నామని తెలిపారు. గత ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు భూములు పంచామని, అసైన్మెంట్ భూములు వారు సాగు చేస్తున్నారని, వారికి పాసుబుక్కులు కూడా ఉన్నవని, వాటిని కొందరు స్వార్ధపరులు లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులు కే ఏసురత్నం మాట్లాడుతూ గతంలో ఎర్రజెండా నాయకత్వంలో లక్షలాది ఎకరాల భూములను పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దేనని, టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములు గుంజుకున్న సందర్భంగా బౌరంపేటలో దుండిగల్ సాగు భూములను పేదలకు పంచినట్లు తెలిపారు. బిఆర్ఎస్ గాని, బిజెపి గానీ రైతులకు, రైతు కూలీలకు, కార్మికులకు వారి ప్రభుత్వంలో అన్యాయాలు జరిగాయని, వారి భూములను కూడా కబ్జా చేసిన ఎవరు పట్టించుకోలేదని అన్నారు. బిజెపి అధిక ధరలను పెంచి నిరుద్యోగులను పెంచిన వారికి ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ దుండిగల్ నాయకులు ఎన్.బిక్షపతి, ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, దళిత యువకులు, వారి బ్యాండం టీ నర్సింగ్ రావు డప్పు నృాఎత్యాలతో ఘన స్వాగతం పలికినారు. తదనంతరం 126 డివిజన్ శ్రీనివాస్ నగర్ బస్తీలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రహియాల్, నవాజ్, షైక్ అవాజ్, నరేందర్ రెడ్డి నాయకత్వాన సిపిఐ యేసు రత్నం, హరినాథ్, సిపిఐ బలపరిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేశారు.

## వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్స్ పార్టీ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డి విజయానికై కెపిహెచ్బి డివిజన్ 114 నాయకులు ధర్మారెడ్డి కాలనీ రైతు బజార్ వెనుక గడప గడపకు ప్రచారం నిర్వహించారు. కెపిహెచ్బి డివిజన్ 114 ఎన్నికల ఇంచార్జ్ గాలి బాలాజీ పర్యవేక్షణలో 114 డివిజన్ అధ్యక్షుడు టి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృాఎద్ధి చేయలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా



అధ్యక్షురాలు రజిత, పొడుగు అప్పారావు, ఫణింద్ర,పి అర్ నాయుడు, మైఖేల్, కిరణ్, నితీష్, బచ్చు మల్లి, అరవింద, సుందరి, ప్రణిత తదితరులు పాల్గున్నారు.

# మల్కాజిగిరి హస్తగతం కావాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజల కష్టాలు తీరాలంటే ఈ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, మల్కాజిగిరి హస్తగతం కావాలని, అందుకు కాంగ్రెస్లోనే ప్రతి కార్యకర్త శ్రమించాలని ఎం.పి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాల మేరకు మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎం.పి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా బౌరంపేట్ గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్. ఎం. సి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎం.పి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి, కొలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, రాజశేఖరరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం సునీతామహేంద్రరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్ష పార్టీ అని, ప్రజల సమస్యలు పరిష్కరించి, ప్రజల వెన్నుదన్నుగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అలాగే తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ బౌరంపేట గ్రామం ఎంతో పరిచయమైన ఊరని ఈ ఊరి సమస్యలు ఆయన దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ హన్మంతరెడ్డితో కలిసి నడుస్తానని హామీ ఇచ్చారు. తాగు నీరు, రోడ్లు, ఇతర్రతా సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాయశక్తులా కృా ఎషి చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించుకోవాలంటే, ప్రజా నాయకులే కావాలి – రావాలి అని అవి పరిష్కరించేందుకు మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ గెలవాలని మీరంతా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొలన్ శీనన్న అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## లోకసభ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచిన బీఆర్ఎస్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో సత్తా చాటేందుకు బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం చేసింది. బీఆర్ఎస్ చేసిన అభివృా ఎద్ధిని ప్రజలకు వివరిస్తూ స్థానికుడైన మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో ఎంపీగా గెలిపించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, 8వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేకల మధుసూదన్ లు కలిసి ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. శ్రీ బాలాజీ టవర్స్ లో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పట్ల తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్



వైఫల్యాలను, 420 హామీలతో ప్రజలను వంచించిన విషయాలను వారికి అర్థమయ్యేలా వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ రెడ్డి, నాయకులు శివ, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, నాయకులు శివ యువకులు ప్రవీణ్, చరణ్, ఉమా శంకర్, సందీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం



బీ ఆర్ ఎస్ ఇంటింటి ప్రచారం ముషీరాబాద్ లో జోరుగా సాగుతుంది.టీ. పద్మారావు గౌడ్ ని ఎంపీ గా గెలిపించాలని మహిళా కార్య కర్తలు ప్రచారం చేశారు: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ఎమ్మెల్యే పాద యాత్ర

గాంధీనగర్ డివిజన్ దేవీచౌక్ నుండి బీ ఆర్ ఎస్ ప్రచారం మొదలు పెట్టారు.డప్పు ఎల్లయ్య బస్తి విజయ బ్యాంక్ మంగళ డాక్టర్ లేన్ విజయ బ్యాంక్ బ్యాక్ సైడ్ విష్ణు అపార్ట్మెంట్ సబర్మతి నగర్ న్యూ బ్రిడ్జి వరకు పార్లమెంట్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా భారత రాష్ట్ర సమితి సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్ మద్దతు గా ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ పాదయాత్ర నిర్వహించారుఈ కార్య క్రమానికిమాజీ కార్పొరేటర్ముఠా పద్మ నరేష్ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులుముఠా జై సింహ డివిజన్ అధ్యక్షుడుముడారవు రాకేష్ కుమార్. ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్ పాల్గొన్నారు. **ముషీరాబాద్ మేజర్ న్యూస్**



కొంపల్లి మేజర్ న్యూస్ : : కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కొంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివ రెడ్డిలతో కలిసి కొంపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచార, రోడ్ షో లో పాల్గొన్న మల్కాజ్గిరి కాంగ్రెస్ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి

## ఫుల్ జోష్‌లో గులాబీ దళం ప్రచారం

### ఉప్పల్,కాప్రా డివిజన్‌లో విస్తృత ప్రచారం



కాప్రా,మేజర్ న్యూస్.మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉప్పల్ నియోజకవర్గం లోని కాప్రా డివిజన్, సాయిబాబా నగర్ నుండి భారీ ర్యాలీ పాదయాత్ర ప్రారంభించి చక్రి పురం వరకు నిర్వహించారు .ఎన్నికల ప్రచారంలో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడీ లక్ష్మారెడ్డి ,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఎన్నికల ఇంఛార్జి మహమ్మద్ జహంగీర్ పాషా లు పాదయాత్రలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఐదు నెలల్లోనే 10 యేండ్లు వెనుకకు నెట్టి వేయబడ్డదని, మళ్ళీ పునర్నిర్మాణం జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను చట్ట సభల్లో నిలపాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, గిరి బాబు, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి

# సంపూర్ణ మద్దతు తెలిపిన మాల సంఘాల జేఏసీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో మాల మాదదిగల మధ్య చిచ్చుపెట్టి స్వార్ధ రాజకీయాలు చేసే సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గంగాపురం కిషన్ రెడ్డిని చిత్తుగా ఓడిస్తామని మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, వర్కింగ్ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న)లు శపథం చేశారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ ను మాల సంఘాల జేఏసీ నాయకులు గురువారం కలిసి కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు. అనంతరం సికింద్రాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో చెరుకు రామచందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటులో కాంగ్రెస్ తరపున పోటీలో ఉన్న దానం నాగేందర్‌కు మాల సంఘాలన్ని మద్దతు తెలిపి గెలిపించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ వ్యాప్తంగా దళితులుపైన, క్రైస్తవుల పైన, ఆదివాసీలపైన జరిగిన అనేక దాడులను ఖండించారు. దేశంలోని ప్రజలందరికీ రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. అందుకే బాబా సాహెబ్ కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధంతో బీజేపీ పార్టీని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. మోదీ హయాంలో ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరించి అంబానీ, అదానిలకు కట్టబెట్టాలని చూస్తున్న విధానాన్ని ఆక్షేపించారు. ఉద్యోగాలు ఇవ్వలేదు, విద్యారంగాన్ని భ్రష్టుపట్టించింది, రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చింది. విద్యార్థులు, యువకులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని వివరించారు. తమకు 400 పైగా సీట్లను ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ పెద్దలు చెబుతున్నారు. రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా పురాతన కాలంలో ఏదైతే ఉందో సనాతన ధర్మం పేరిట పేద ప్రజలను ఊరి బయట ఉంచే సంస్కృతి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బీజేపీకి వ్యతిరేకంగా దళితుల మధ్య విభేదాలు సృష్టించి వారి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నటువంటి కిషన్ రెడ్డిని ఓడించడం కోసం కిషన్ రెడ్డి అంతం మాలల పంతం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు వెల్లడించారు. బేర బాలకిషన్ (బాలన్న) మాట్లాడుతూ సికింద్రాబాద్ నుండి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న కిషన్ రెడ్డి మాలల బద్ధ శత్రువని తెలిపారు. మాల మాదిగలు కలిసి ఉంటే తమ పప్పులుడకవని మా మిత్రుడు కృష్ణ మాదిగను తమ వెంట తిప్పుకుంటూ నాటకాలాడుతూ కిషన్ రెడ్డి మాలల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. మాలల ఉనికే లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మనువాదం వైపు వెళుతున్న బీజేపీకి అంటకాగుతు దళితుల మధ్య చిచ్చు పెట్టవద్దని మంద కృష్ణకి హితవు పలికారు. నీ స్వలాభం కోసం చేస్తున్న పనులు తెలుసుకుంటున్న మాదిగలు కూడా నీకు దూరమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు తాళ్లపల్లి రవి, అనిల్ కుమార్, సత్యనారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై బీజేపీ నేతల ఫిర్యాదు

**- వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్‌పై ఈసి వికాస్ రాజ్‌కి ఫిర్యాదు - డీసీపీ విజయ్ కుమార్‌నీ, డీఐ భూపాల్ గౌడ్‌ని బదిలీ చెయ్యాలని విజ్ఞప్తి**

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పోలీస్ లు విధుల్లో పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని, బీజేపీ నాయకులు కొత్త వెంకటేష్ పై జరిగిన దాడి నేపథ్యం లో పోలీసుల అనుచిత ప్రవర్తన పై ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ కి రాష్ట్ర బిజెపి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ ఎన్నికల్స్ కమిటీ చైర్మన్ మర్రి శశిధర్ రెడ్డి, సెంట్రల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కిలారి మరోహర్, సీనియర్ నాయకులు పాల్, కొత్త వెంకటేష్ తదితరులు ఈసి వికాస్ రాజ్ కి ఆధారాలతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. అనంతరం మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ లు విధుల్లో పక్షపాత ధోరణితో వ్యవహరించడం తో డీసీపీ విజయ్ కుమార్ నీ, డీఐ భూపాల్ గౌడ్ ని వెంటనే బదిలీ చెయ్యాలని, పోలీస్ కమీషనర్ ని డైరెక్ట్ చేసి రాశి ఇచ్చినదానిపై కేసు నమోదు చెయ్యాలని, డీసీపీ విజయ్ కుమార్ నీ, డీఐ భూపాల్ గౌడ్ పై దౌర్జన్యం, మాన్ హ్యాండ్లింగ్, అధికార



దుర్వినియోగం చేసి అధికార కాంగ్రెస్ పార్టీ కి తొత్తులుగా వ్యవహరించడం వ్యవహారం పై వీరిపై కేసు నమోదు చెయ్యాలని విజ్ఞప్తి చేసినట్టు పేర్కొన్నారు.

## ఇండియన్ బ్యూటీ అసోసియేషన్‌తో కలిసి ఎస్బి ఇన్నోవేషన్స్ మేకప్ సెమినార్, వర్క్‌షాప్



హైదరాబాద్ మేజర్ న్యూస్: ఐ బి ఏ (ఇండియన్ బ్యూటీ అసోసియేషన్) తో కలిసి ఎస్బి ఇన్నొవెషన్స్ మేకప్ సెమినార్, వరా ఫ్ల, కల్చరల్ ప్రోగ్రామ్స్, నాగోల్ లోని ఎస్వీఎం గ్రాండ్ లో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మొయిర కాస్మెటిక్స్ వారు టైటిల్ స్పాన్సర్ చేయగా ముఖ్య అతిథులు గా జావేద్ హాబీబ్ మరియు జియా సొస పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. సౌందర్య ప్రముఖులు మరియు ప్రభావకారుల తో చేసిన ఈ సెమినార్ మీ స్వంత తేజస్సును మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి సాక్ష్యాలు గా నిలుచుకోవడం మహత్వపూర్ణం అని జావేద్ హాబీబ్ అన్నారు. హైదరాబాద్ బ్యూటీ కి కేర్ ఆఫ్ అడ్రెస్స్ గా తయారైంది, ఇంటర్నేషనల్ గా ఇండియా బ్యూటీ ప్రొడక్ట్స్, బ్యూటీ కోర్సులు వంటి వాటికి ప్రాముఖ్యత ఇస్తూ సెమినార్స్ నిర్వహించడం ఈ రంగం లో ఎంతో మందికి ప్రాముఖ్యత, అవకాశాలు కల్పనలో తోడ్పాటు సంతోషం అని జియా సొస తెలిపారు.మా సెమినార్ తాజా ట్రెండ్, టెక్నిక్ లు మరియు మీ మేకప్ జ్ఞానం ను కొత్త ఎత్తులకు చేర్చేందుకు తోడ్పడుతుంది. మా సెమినార్లో ప్రతి ఒక్కరికీ మరింత కొత్తగా తెలుసుకునేందుకు తోడ్పడుతుంది. మీ మేకప్ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు మీ సృఎజనాత్మకతను వెలికితీసే ఈ ప్రత్యేక అవకాశాన్ని కోల్పోకండి. మీరు మేకప్ ఆర్టిస్ట్ అయినా, బ్యూటీ పార్లర్ అయినా లేదా సౌందర్య సాధనాలపై మక్కువ కలిగి ఉన్నా, ఈ సెమినార్ తప్పనిసరిగా హాజరుకావాల్సిన ఈవెంట్ అని ఈ సెమినార్లో సుమారు 150 మంది వివిధ రాష్ట్రల నుండి పాల్గొన్నారు విచ్చేసిన బ్యూటిషన్స్ కి మేలుకవులు తో పాటు అతిధులచే అవార్డులు ప్రధానం చేసారు అని (ఎస్ బి ఇన్నోవేషన్ , ఐ బి ఏ) వ్యవస్థాపకుడు , డైరెక్టర్ వంశీకృఎష్ణ తెలిపారు.

# ఎంజీబీఎస్‌లో ఎక్సైజ్ అధికారుల విస్తృత తనిఖీలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నారాయణగూడ ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఎంజీబీఎస్ లో గురువారం విస్తృఎత తనిఖీలు చేపట్టారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రామకృఎష్ణ ఆధ్వర్యంలో బస్ స్టేషన్ లో అనుమానం ఉన్న ప్రతి అంగుళాన్ని వదలకుండా తనిఖీ చేశారు. లగేజీ పార్సిల్స్, ప్రయాణికుల బ్యాగులు, బస్సులు, దుకాణాలు ఇలా ప్రతి ప్రదేశాన్ని వదలకుండా డేగ కన్నులతో తనిఖీ చేశారు. జిల్లాల నుంచి వచ్చే ప్రయాణికులను సైతం వదలకుండా చెక్ చేశారు. ఎన్నికలకు మరో మూడు రోజుల సమయం ఉన్నందున ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్ఐలు, కానిస్టేబుల్స్, ఇతర సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.



## మహిళల సాధికారత కేవలం మోడితోనే సాధ్యం



హైదరాబాద్, 9 మే 2024: మహిళలు సాధికారతకు కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విశేష కృఎషి చేస్తుందని జాతీయ మహిళా మోర్చా అధ్యక్షురాలు వనతి శ్రీనివాసన్ అన్నారు. సమాజంలో సగభాగమైన మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మోడీ కృఎషి అభినందనీయం అని తెలిపారు. గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ ఏర్పాటుచ్చేసిన నారీ శక్తి సమావేశానికి శ్రీనివాసన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా చేవెళ్ల బీజేపీ పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీత రెడ్డి మాట్లాడుతూ మహిళ అభ్యున్నతి కోసం ముద్రా రుణాలు ఇవ్వడంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. మహిళలు అభ్యున్నతి కేంద్రం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శిల్పా రెడ్డి, తెలంగాణా మహిళా మోర్చా అధ్యక్షురాలు; చేవెళ్ల బిజెపి మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిగిలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి రోడ్ షో



హైదరాబాద్, 9 మే 2024: చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్‌లోని పరిగి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. పరిగి పట్టణంలో రోడ్ షోలో ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ విజయాన్ని అందుకోబోతుందని, చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్లో రెండు లక్షల కోట్ల మెజారిటీతో తాను విజయం సాధించబోతున్నానని ఆయన చెప్పారు. దేశ ప్రజలందరి ఆకాంక్షను నెరవేర్చడంలో సంక్షేమం అందించడంలో నరేంద్ర మోడీ విజయం సాధించారని అందుకనే ఆయనను మరోసారి ప్రధానమంత్రిని చేసేందుకు యావత్ దేశం మొత్తం ఎదురు చూస్తుందని అన్నారు. కాంగ్రెస్ మతతత్వ పార్టీ అని ఆ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి 4 లక్షల ముఖ్యమైన ఓట్లు తన వెంట ఉన్నాయని చెప్పుకుంటూ కొన్ని వర్గాల ప్రజలను కించ పరుస్తున్నారని ఆయన ఆరోపించారు. కబ్జా కోరైనటువంటి రంజిత్ రెడ్డిని చేవెళ్ల ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. పరిగి రోడ్ షో లో పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

### సమ్మర్ ఉత్సవ్ మేళ రెండు రోజులపాటు ప్రత్యేక ఆఫర్, ఉచితంగా గేట్ ఎంట్రీ






హైదరాబాద్ ,మేజర్ న్యూస్: ఈ వేసవిలో నగరవాసులను అలరించేందుకు సమ్మర్ ఉత్సవ్ మేళా పేరుతో కుత్బుల్లాపూర్, మున్సిపాలిటీ ఆఫీస్ పక్కన, హెచ్ఎంటి గ్రౌండ్లో ఏర్పాటుచేసిన మేళ సందర్శకులను ఆకట్టుకుంటుంది. అవతార్ సినిమాలో వివిధ పాత్రలలో కనిపించే ఏలియన్స్ ను మేళలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ ఏలియన్స్ పిల్లల్ని పెద్దల్ని విశేషంగా ఆకట్టుకుంటు న్నాయి. వీటితోపాటు ప్రత్యేకంగా ఎంటర్టైన్మెంట్ జోన్ లో 15 రకాల వివిధ రైడ్స్, ఎ మ్యూజ్మెంట్ రైట్స్, షాపింగ్ మాల్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మనం నేరుగా చూడలేని ఏలియన్స్ విన్యాసాలను సమ్మర్ ఉత్సవ్ మేళాలో నేరుగా చూసి అనుభూతి చెందవచ్చు. వేసవి సెలవుల్లో కుటుంబ సమేతంగా సమ్మర్ ఉత్సవ్ మేళాను సందర్శించి ఆహ్లాదంగా గడపవచ్చు. శుక్రవారం, శనివారం రెండు రోజులపాటు సందర్శకులకు ఉచితంగా సమ్మర్ ఉత్సవ్ మేళ ప్రవేశం ఉంటుందని మేనేజర్ కె ఎం డేవిడ్ తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్ర పది గంటల వరకు సమ్మర్ ఉత్సవ్ మేళా అందుబాటులో ఉంటుంది. ఈ అవకాశాన్ని సందర్శకులు ఉపయోగించుకోవాలని తెలిపారు.

# రాహుల్‌ని ప్రధాని చేయడమే వడ్డెరల లక్ష్యం

▶▶ కాంగ్రెస్ పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ▶▶ అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ ప్రకటన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాహుల్ ను దేశ ప్రధానినీ చేయడమే తమ లక్ష్యమని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవిలతో కలిసి వారు మాట్లాడారు... బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు వడ్డెరలకు తీవ్ర అన్యాయం చేశాయని ఆవేదన చెందారు. కాంట్రాక్టులు, క్వారీల కేటాయింపులలో అన్యాయం జరిగిందని చెప్పారు. దేశంలో కాంగ్రెస్ గెలుపే ప్రాధాన్యతగా వడ్డెరలు పనిచేయాలని అన్నారు. దేశంలో తాము 12 నుంచి 15 కోట్ల మంది ఉంటామని తెలిపారు. వీరంతా అభ్యర్థుల గెలుపు ఓటములను శాసించే స్థాయిలో ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 30 లక్షల వడ్డెర జాతి ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలిపారు. గతంలో తాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వడ్డెరల సమస్యపై వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు. తమకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వడ్డెరల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు గతంలో కూడా తమను కాంగ్రెస్ పార్టీ మాత్రమే గుర్తించిందని గుర్తు చేశారు. వైయస్ ప్రభుత్వంలో తమను ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇదే విషయమై ఇందుపూర్, సంగారెడ్డి సభల్లో సైతం రాహుల్ తమ డిమాండ్ల ను ప్రస్తావించారని అన్నారు. కనుక తమ డిమాండ్లు నెరవేరాలంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కు అండగా నిలుస్తామని అన్నారు. వడ్డెరలంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించి ,వారి గెలుపులో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు కుంచాల వెంకటేశ్వర్లు ,రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకటేష్, గ్రేటర్ అధ్యక్షులు రేపని గిరిబాబు, కార్మిక విభాగం అధ్యక్షులు ఎస్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం - బిజెపిని గెలిపిద్దాం

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారతీయ జనతా పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. దేశం కోసం ధర్మం కోసం పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోడీ నాయకత్వంలోని బిజెపి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్1, ఎస్‌కెడినగర్ కాలనీలలో బిజెపి డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిషోర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలతో కలిసి లచ్చిరెడ్డి ఇంటింటికి తిరిగి బిజెపి ని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రధాని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ పోచమ్మ టెంపుల్ ఛైర్మన్ రాజిరెడ్డి, ఆర్ఎస్ఎస్ రాములు, బిజెపి చేనేత మోర్చా కన్వీనర్ బొమ్మ రఘురామ్‌నేత, డివిజన్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ విష్ణువర్ధన్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి శరత్‌కుమార్, డివిజన్ పార్టీ ఉపాధ్యక్షులు కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, చందు, శివశంకర్‌గౌడ్, మహిళా నాయకురాలు దేవిక, శ్రీధర్‌రావు, మహేష్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, రవిశంకర్, మధుసూదన్, వెంకట్‌రెడ్డి, రాజేందర్‌ప్రసాద్, రాజేందర్, సుధీర్, కామేష్, కిషోర్, సురేష్‌కుమార్, వెంకటేష్, మురళీ, దుర్గాప్రసాద్, యోచనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నేతకు జన్మదిన శుభాకాంక్షలు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జావిద్ జన్మదినమును పురస్కరించుకొని సుల్తాన్‌నగర్‌లోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన వేడుకల్లో ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్యులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని జావిద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, నేతలు సయ్యద్ రసూల్, అఫ్సర్, అజీం, ముజిబ్, బాబు జాని తదితరులు పాల్గొన్నారు.




రహ్మత్‌నగర్...పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆ పార్టీ నాయకులు ఉపేందర్ రెడ్డితో కలిసి గురువారం శ్రీరాంనగర్‌లో పాదయాత్ర నిర్వహించారు. ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి కూడా మన డివిజన్‌లోని బస్తీలను అభివృద్ధి చేసిన సందర్భాలు ఉన్నాయని ప్రశ్నిస్తు రాబోవు ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను అత్యం మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేశ్వరంలో జోరుగా బిజెపి ఎన్నికల ప్రచారం



హైదరాబాద్, మేజర్ న్యూస్. చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని మహేశ్వరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కు గూడలో నిర్వహించిన రోడ్ షోలో ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. డబ్బు, మద్యాన్ని వెదజల్లి ఓటర్లను తన వైపు తిప్పుకోవాలని కుట్ర చేస్తున్నారన్నారు. తనపై గెలిచే సత్తా రంజిత్ రెడ్డికి లేదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరుతో పదిమంది డమ్మీ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ తనదే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 12 స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించ బోతుదన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. దేశంలో 400 స్థానాలు కచ్చితంగా గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థులు లేరని, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ మైనార్టీల కోసం వాయనాడ్ పారిపోయారని ఆయన విమర్శించారు.ఈ ప్రచారంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, బిజెపి నాయకులు మధుసూదన్, యాదగిరి రెడ్డి తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మరు : కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలను తెలంగాణ ప్రాంత ప్రజలు నమ్మరని చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన చేవెళ్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో చిప్ప పెట్టి వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు. దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అసాధ్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ నేతృాఎత్వంలోని ఇండియా కూటమికి ప్రధాని అభ్యర్థి లేరని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్రమంత్రి, బిజెపి అభ్యర్థి స్మృాఎతి ఇరానీ కి భయపడి వాయనాడుకు పారిపోయాడని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. రిజర్వేషన్ల విషయంలో భారతీయ జనతా పార్టీపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుందని ఆ ప్రచారాన్ని నమ్మొద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ఓబీసీ రిజర్వేషన్లను నాలుగు శాతం తగ్గించి ముస్లింలకు కేటాయించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బిజెపి సీనియర్ నాయకులు నరసింహ, మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పాండురంగారెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సెక్యులర్ పార్టీ అయినా కాంగ్రెస్ కు పార్లమెంటు ఎన్నికల్లో క్రిస్టియన్ల సంపూర్ణ మద్దతు ఉంటుందని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ నేతలు ప్రకటించారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో వారు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా క్రిస్టియన్ల పై దాడులు పెరిగాయని ఆవేదన చెందారు. ఝార్ఖండ్, చత్తీస్గడ్ లో చర్చిలపై దాడులు, మణిపూర్లో క్రిస్టియన్ మహిళలను నగ్నంగా ఊరేగించడం వంటి దుశ్చర్యలు అనేకం జరిగాయని అన్నారు. అయినా ఈ ఘటనలపై బీజేపీ ప్రభుత్వం మాట్లాడకపోవడం తమకు బాధను కలిగిస్తుందని వాపోయారు. కనుక తమకు అండగా నిలిచే సెక్యులర్ పార్టీలకు, ప్రభుత్వాలకు మద్దతు ఉంటుందని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బీజేపీ రద్దు చేస్తాననడం సిగ్గుచేటు అన్నారు. కనుక దేశంలో క్రిష్టియన్లు స్వేచ్ఛగా బ్రతకాలి అంటే కాంగ్రెస్ లాంటి ప్రభుత్వాలు అధికారంలో ఉండాలని వెల్లడించారు. రాహుల్ ని దేశ ప్రధానిని చేసేందుకు తామంతా అండగా నిలుస్తామని ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంటులో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. క్రిస్టియన్లు దానం నాగేందర్ గెలుపు కోసం విస్తృాఎత ప్రచారం నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వి సి యు ప్రతినిధి రాధా మాథ్యూస్, బిషప్ సింగం విల్సన్, లీగల్ అడ్వైజర్ సిహెచ్ సుధీర్ , బిషప్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్రాజ్, సోషల్ వర్కర్ జవర్ కెనడీ, రెవరెండ్ ఐజే, ఉపాధ్యక్షులు రెబా కిషోర్, స్వరూప అభ్యులా, గ్రేస్, కెనడి తదితరులు హాజరయ్యారు.

# మోదీ, కె.వి.ఆర్ కే చేవెళ్ల ప్రజల ఆశీర్వాదం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి చేవెళ్ల ప్రజల సంపూర్ణ ఆశీర్వాదాలు ఉన్నాయన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి కుమారుడు కొండా విశ్వజిత్ రెడ్డి. గురువారం ఆయన వికారాబాద్ లో భారతీయ జనతా పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం లో ఎక్కడ చూసినా బిజెపి ప్రభంజనం కనిపిస్తోందని అన్నారు. చేవెళ్ల ప్రజలు అంతా భారతీయ జనతా పార్టీకి మరోసారి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దాదాపు రెండు లక్షల ఓట్ల మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించబోతున్నారని విశ్వజిత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మచ్చ లేని నాయకుడైన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల ప్రాంత సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉందని అలాంటి నాయకుడైతేనే ప్రజల కష్టాలన్నీ తీరుస్తాడని విశ్వజిత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు చేవెళ్లలో ప్రజలకు అందకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ప్రచారంలో విశ్వజిత్ రెడ్డి వెంట బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిమాయత్ నగర్‌లో కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్న బీసీలు





హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు కోసం కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి, సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లు తీవ్రంగా ప్రచారం సాగిస్తున్నారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉదయం .. సాయంత్రం వేళలో జోరుగా, హుషారుగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కరపత్రాలు, హస్తం గుర్తులతో ఇంటింటికి తిరుగుతూ దానం నాగేందర్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధానంగా బీసీలు ఎక్కువగా ఉన్న బస్తీలలో కాంగ్రెస్ కు బ్రహ్మరథం పడుతున్నారు. అభ్యర్థి బీసీ నేత కావడంతో ఒక్క ఓటు తప్పిపోకుండా హస్తం గుర్తుకే వేస్తామని బీసీలు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో హిమాయత్ నగర్ డివిజన్ నుంచి దానం నాగేందర్ కు అత్యధిక మెజారిటీ ఇస్తామని బీసీ ఓటర్లు వెల్లడించారు. బీసీ కుల సంఘాలు సైతం తమ బస్తీల్లో మీటింగులు పెట్టుకొని కార్పోరేటర్ కు హామీలు ఇస్తున్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతుంది. కుల సంఘాలను కూడగట్టడంలో సీనియర్ నాయకులు రామన్ గౌడ్ తన చాణిక్యతను ప్రదర్శిస్తున్నాడు. కాంగ్రెస్ నాయకులను డివిజన్లోని అన్ని బస్తీలు కవర్ అయ్యేలా ప్రతిరోజూ వ్యూహాలను రచిస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాడు. నాయకులందరినీ ఏకతాటిపైకి తెచ్చి బస్తీలలో కాంగ్రెస్ జెండాలతో కోలాహలాన్ని సృష్టిస్తున్నాడు. ప్రజలంతా బీసీ నాయకుడు దానం నాగేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రచార జోరుకు ప్రత్యర్థి పార్టీలు అస్త్ర సన్యాసం చేశాయని తెలిపారు. మరో ఐదు రోజులు మాత్రమే ప్రచారం ఉన్నందున పార్టీ అభిమానులు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి అభ్యర్థి విజయం కోసం ప్రచారం నిర్వహించాలని రామన్ గౌడ్ పిలువునిచ్చారు. బుధవారం జనార్ధన్ వాడ, ఆదర్శ బస్తీ ,దత్త నగర్ లలో జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు నయీమ్, సర్వ రాజ్, అశోక్, ప్రసాద్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విధులను శ్రద్ధతో నిర్వహించండి

## 'ముదిత' పేరిట నిర్వహించిన వేడుకలో స్వామి రాఘవేంద్ర ప్రభు సూచన
## ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: 'నీ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించడానికి నీకు అధికారం ఉన్నది. కానీ కర్మఫలంతో కాదు. నీ కర్మఫలాలకు నీవే కారణం అని ఎన్నడూ భావించకు.అలాగే నీ విధిని నిర్వర్తించకపోవడంలో ఆసక్తిని చూపించకు' అని భగవద్గీతను ఉటంకిస్తూ హరే కృష్ణకు చెందిన స్వామి రాఘవేంద్ర ప్రభు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ పనిచేస్తున్న ఉత్తమ సహాయక, అనుబంధ ఉద్యోగుల సేవలను ప్రశంసించడమే కాకుండా, వారికి అవార్డులిచ్చి ప్రోత్సహించేందుకు గాను డైరెక్టరేట్ ఆఫ్ హాస్పిటాలిటీ వారు గురువారం 'ముదిత' పేరిట చిరుద్యోగుల ఆనందం, శ్రేయస్సును కాంక్షిస్తూ వేడుక నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వామి రాఘవేంద్ర మాట్లాడుతూ, యాజమాన్యం ద్వారా సంక్రమించిన.అధికారాలకు లోబడి ఉద్యోగుల విధులను వంద శాతం శ్రద్ధతో, ఆసక్తితో నిర్వహించాలని, ఫలితం భగవంతుడికి వదిలేయాలని, ఫలాపేక్ష లేకుండా నిస్వార్థ భావం తో నిర్వహించే విధులు వారిని కర్మబంధనాల నుంచి విముక్తులను చేసి,మోక్షమార్గం నడిపిస్తా యన్నారు. గీతం సహోద్యోగుల విజయాలను స్మరించుకోవడానికి, జట్టు నిర్మాణం, ధైర్యాన్ని పెంపొందించడానికి ఒక వేదికగా ఈ వేడుక ఉపయోగపడింది. సంస్థాగత సంస్కృతిని ప్రోత్సహించడం, సంస్థతో వారి అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడం ఉత్తమంగా పనిచేసిన వారిని ప్రశంసించి, వినోదం ద్వారా వారికి మనోల్లాసం కలుగజేయడం లక్ష్యంగా దీనిని నిర్వహించారు. డైరెక్ట రేట్ ఆఫ్ హాస్పిటాలిటీ, ఆడియో విజువల్ సిబ్బంది, సెక్యూరిటీతో పాటు: క్యాట్స్,ప్రాజెక్ట్స బృందాల సభ్యులు ఈ ఉత్సవాల నిర్వహణ, అమలులో చురుకుగా పాల్గొన్నారు. వివిధ విభాగాలలో అత్యుత్తమ సేవలుఅందించిన వారిని గుర్తించి, వారికి జ్ఞాపికలు,ప్రశంసా పత్రాల ను ఇచ్చి సత్కరించారు. అత్యుత్తము ప్రదర్శన, సుదీర్ఘ సేవ, వెలుగులోకి రాని నాయకులను గుర్తించి, అవార్డులను ప్రధానం చేశారు.గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, క్యాంపస్ లెఫ్ట్ డీన్ డాక్టర్ బాల కుమార్ గురునాథ్ మూర్తి, హాస్పిటిలిటీ డైరెక్టర్ హేమంత్ బగ్గా రదితరులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో భాగంగా వివిధ బృందాలు ప్రదర్శించిన నృత్యం, గానం, నాటకం, స్కిట్లతో సహా సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకరించడమే గాక, వారి చప్పట్లతో ఆడిటోరియం మార్మోగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ముఖ్యాంశాలు, విజయాలను తెలియజేసే వార్షిక నివేదికను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి, విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ హాస్పిటాలిటీ డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిస్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# టూరో యూనివర్సిటీ స్పాట్ అడ్మిషన్లు, విద్యార్థులకు 5000 డాలర్ల స్కాలర్‌షిప్




హైదరాబాద్,మేజర్ న్యూస్: అత్యాధునిక విద్యకు పేరొందిన టూరో యూనివర్సిటీ ఈ నెల పదో తేదీ శుక్రవారం బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్ లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనుంది. అంతర్జాతీయ విద్య అవకాశాలను ఇక్కడి విద్యార్థులకు అందించే గెట్2యూని సహకారంతో టూరో యూనివర్సిటీ భావి విద్యార్థుల కోసం ప్రత్యేక స్పాట్ అడ్మిషన్ ఆఫర్లు, స్కాలర్ షిప్ లను ప్రకటించింది. వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు పవన్ ఎ శ్రీవాస్తవ నేతృత్వంలోని గెట్2యూని ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులకు విస్తృతమైన నియామక అనుభవం, వ్యక్తిగత మద్దతును అందిస్తుంది. టూరో యూనివర్సిటీ ప్రయత్నాలను బలోపేతం చేస్తూ, గెట్ 2యూని... విదేశాల్లో చదువుకోవాలన్న విద్యార్థుల ఆకాంక్షలను నెరవేర్చడంలో సాధికారత కల్పిస్తుంది. స్పాట్ అడ్మిషన్స్ కార్యక్రమానికి హాజరయ్యే భావి విద్యార్థులు టూరో యూనివర్సిటీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకుని, వారి చదువుల కోసం ప్రత్యేకంగా 5000 డాలర్ల స్కాలర్ షిప్ పొందే అవకాశం ఉంటుంది. ఈ స్కాలర్ షిప్ విద్యార్థుల చదువుకు మద్దతు ఇవ్వడానికి టూరో విశ్వవిద్యాలయం నిబద్ధతను నొక్కి చెబుతుంది. వేగంగా మారుతున్న ఈ ప్రపంచంలో విద్యార్థులను విజయానికి సిద్ధం చేయడం, పరివర్తనాత్మక విద్యా అనుభవాలను అందించడం టూరో యూనివర్సిటీ లక్ష్యమని విలేకరులకు ఈ యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా వ్యూహాత్మక కార్యక్రమాల అసోసియేట్ ప్రొవోస్ట్ డాక్టర్ రీమా అరన్హా మాట్లాడుతూ, సాంకేతిక విద్యలో నైపుణ్యం కోసం యూనివర్సిటీ చూపించే అంకితభావాన్ని తెలిపారు. విద్యార్థులు నాయకులుగా, ఆవిష్కర్త లుగా మారడానికి సాధికారత కల్పిస్తామని ఆమె చెప్పారు.టెక్నాలజీపై దృష్టి సారించిన టూరో యూనివర్సిటీ వైద్యశాస్త్రాలు, విద్య, వ్యాపారంతో సహా వివిధ విభాగాలలో వివిధ రకాల అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంలను అందిస్తుంది. ఇంటర్నేషనల్ స్టూడెంట్ రికట్ మెంట్ అండ్ ఎన్ రోల్ మెంట్ డైరెక్టర్ జేమ్స్ షాఫర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న రంగాల్లో రాణించడానికి నైపుణ్యాల ను సమకూర్చడంలో యూనివర్సిటీ చూపే నిబద్ధతను వివరించారు. టూరో యూనివర్సిటీలో చదువుకోవాలనుకునే విద్యార్థులు ఈ నెల 10న హైదరాబాద్ బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ లో జరిగే స్పాట్ అడ్మిషన్ల కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు. విద్య విషయంలో కఠినంగా ఉంటూనే.. అనుభవం, అంకితభావం కలిగిన అధ్యాపకుల మార్గదర్శకత్వంతో టూరో యూనివర్సిటీ విద్య విషయంలో సృజనాత్మకతలో ముందంజలో ఉంది. టూరో యూనివర్సిటీ, దాని కార్యక్రమాలు, స్పాట్ అడ్మిషన్ల గురించి మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి

# దేశ గౌరవం పెంచిన మోడీ

## అవినీతి అంటేనే కాంగ్రెస్ పార్టీ..
## మోడీతోనే భారత్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు..
## రెండు లక్షల మెజారిటీతో గెలుస్తున్నాం..కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, 9 మే 2024: ప్రపంచ స్థాయిలో భారత్ గౌరవం మరింత పెరగాలంటే ప్రధానిగా మోదీ మళ్లీ గెలవాలని చేవెళ్ల బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం పరిగి పట్టణంలోని కొప్పుల శారద గార్డెన్ లో బిజెపి ఎస్టి మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తప్పుడు ప్రచారాలతో ఎప్పటికీ విజయం సాధించలేరని కాంగ్రెస్ పార్టీపై ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచారని ఆయన గుర్తుచేశారు. గత పదేళ్లతో పోలిస్తే,ప్రధాని నరేంద్ర మోదీ కేవలం రెండేళ్లలో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రపంచానికి ఒక నాయకుడిగా, దేశానికి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషిస్తున్నారు.మోడీపై, బిజెపి ప్రభుత్వంపై బురద జల్లితే కాంగ్రెస్ గెలవలేదని కొండా అన్నారు. బిజెపికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్టేనని అన్నారు. అందరూ తప్పకుండా రెండవ నెంబర్ కమలం గుర్తుకు ఓటు వేయాలని కొండా వేడుకున్నారు. చేవెళ్లలో రెండవ సారి రెండు లక్షల మెజారిటీతో గెలవబోతున్నామని కొండా ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. అవినీతి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఆరోపించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నన్ను, నరేంద్ర మోదీని ఆశీర్వదించాలని కోరుతున్నఅని అన్నారు. ఈ సమావేశంలో పరిగి ఎస్టీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్నర్ మీటింగ్



బీజీపీ గాంధీ నగర్ కార్నర్ మీటింగ్ లో కార్పొరేటర్ ఏ.పావనీ వినయ్ కుమార్ రాష్ట్ర నేత గీతామూర్తి పాల్గొన్నారు.మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు:
**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## యువత భవిష్యత్తుకు బాటలు వేసేది ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమే : కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : యువత భవిష్యత్తుకు బాటలు వేసేది ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమేనని, ప్రధాని మోదీ ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారని, మూడో సారి కూడా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని మోడీ మూడోసారి ప్రధాని కానున్నారని కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఒకటవ డివిజన్ లో క్రాంతి నగర్ నుంచి హైరైజ్ ప్యారడైజ్ కాలనీ, కెఆర్సిఆర్ కాలనీ మీదగా హరితవనం కాలనీ వరకు కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్, సుహాసిని, ప్రవీణ్, జనార్ధన్, రాము, సతీష్, సుధేష్, కృష్ణంరాజు గోపి, బిజెపి యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా, హరితవనం కాలనీ మహిళా సంఘం సోదరీమణులు పాల్గొనడం జరిగింది. ఈ ర్యాలీ కార్యక్రమాన్ని సమన్వయపర్చిన గణేష్, సుహాసినిలని కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు అభినందించారు.

# చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం

## మామిడిపల్లిలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ సుక్క శివకుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 09):చేవెళ్లలో ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని బడంగ్ పేట్ కార్పొరేషన్ 11వ వార్డ్ కార్పొరేటర్ సుక్క శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి 11వ డివిజన్ లో కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు కార్పొరేటర్ సుక్క శివకుమార్.కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని గడపగడపకు పాంప్లెట్స్ పంచారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలకులు 55 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 9 ఏళ్లలో చేసి చూపించారన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మామిడిపల్లి ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు డివిజన్ ప్రెసిడెంట్ ఉదయ్,అఖిల్,శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ చైర్మన్ కోట్ల వెంకటేష్,డైరెక్టర్ కృష్ణ,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు లిక్కి శ్రీనివాస్ రెడ్డి, సద్ది యాదగిరి, సురేష్,శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలతో అధకారంలోకి వచ్చిన కాంగ్రెస్

### -పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



చేవెళ్ల, మేజర్న్యూస్(మే 09) ః కాంగ్రెస్ 420 హామీలతో అధికారంలోకి వచ్చిందని మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, కందవాడ ఎంపీటీసీ కావలి రవీందర్, నాయకులు కుర్వ మల్లేష్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా గురువారం పల్గుట్ట, కందవాడ, నారాయణదాస్గూడ, లొద్ది, కేసారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని వేడుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....అడ్డగోలి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. నేడు అడ్డగోలి హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నానా కష్టాలు పెడుతుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల కోసం గొంతెత్తెది కేసీఆరే అని, తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 420హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంతం చూపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి నర్సింలు, మాజీ ఉపసర్పంచ్ కసిరె వెంకటేశ్, డైరెక్టర్లు మహేశ్, కృష్ణ, నాయకులు గుడుపల్లి చంద్రశేఖర్రెడ్డి, రాములు, బ్యాగరి నర్సింలు, మద్దెల చింటు, మహేందర్, దండు సత్తి, దర్శన్, రాంప్రసాద్, మాణిక్యరెడ్డి, గణేష్ తదితరులు ఉన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్..చర్లపల్లి మోడీ బంగ్లోస్ అసోసియేషన్ సభ్యులతో గురువారం డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవల్సిందిగా కోరుతూ మీకు ఎలాంటి సమస్యలున్న తీరుస్తామని వారికి హామీ ఇచ్చారు. ఆరుగ్యారంటీలు ప్రజా ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోడీ బంగ్లోస్ ప్రెసిడెంట్ చెన్నం గోపి, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, కార్య వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్తోనే అభివృద్ధి : స్వామి



గండిపేట్, మేజర్న్యూస్ (మే 09) : బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల నాయకులు స్వామి అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవులలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ప్రజలు సైతం కాంగ్రెస్ను గెలిపించాక కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని గుర్తించారన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇస్తే రాష్ట్రాన్ని కేసీఆర్ శాసిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీలతో ప్రజలు విసిగిపోయారు

### బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్న్యూస్ (మే 09) : బీఆర్ఎస్, బీజేపీ పాలనలతో ప్రజలు విసిగివేసారి పోయారని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం ఆయన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని యాదవ మిత్ర కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు. కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారం చేపడితే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను అమలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మాజీ సర్పంచ్ గంగాని హరికృష్ణ, కో ఆప్షన్ సభ్యులు వెంకట్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిఆర్ బస్సు యాత్రతో బిజెపి, కాంగ్రెస్‌కు వణుకు..



మణికొండ, మేజర్ న్యూస్ (మే 9)ః అమలు కాని హమీలను ఇచ్చి ప్రజలకు మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కి, సెంట్రల్‌లో ఉన్న బిజెపి కి చెంప చెట్టుగా ఓడించి పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ని అత్యధిక మెజారితో గెలిపించాలని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని చెవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌రావును అత్యధిక మెజార్టితో గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కొరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, కౌన్సిలర్లు వసంత్ చౌహన్, ఆలస్యం నవీన్‌కుమార్, బుద్దొలు శ్రీరాములు కావ్య, శైలజావినోద్, పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్ సినియర్ అందెలక్ష్మణ్‌రావు, సింగదాసరి ప్రకాశ్, లక్ష్మయ్య, రాజేంద్రప్రసాద్, గౌరుకంటి విఠల్, గుట్టమీద నరేందర్, బాబు, బండమీది మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాసానిని గెలిపించి బీసీల సత్తా చూపాలి

### –స్వచ్ఛందంగా కాసానికి మద్దతు తెలుపుతున్న కులసంఘాలు



చేవెళ్ల, మేజర్న్యూస్(మే 09) ః కుల సంఘాలు స్వంచ్ఛందంగా ముందుకొచ్చి బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కృషి చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్రాజ్, నవాబ్పేట్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ప్రశాంత్గౌడ్ అన్నారు. మండల పరిధిలోని బర్కల రాంరెడ్డి ఫాంహౌస్లో గురువారం కులసంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....బడుగు, బలహీన వర్గాల వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ టికెట్ కేటాయించారని, అత్యాధికంగా ఓట్లు ఉన్న బీసీలంతా ఏకమై బీసీ నాయకుని గెలిపించి బీసీలా సత్తా చూపించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 6 సీట్లు కేటాయించిందని తెలిపారు. బీసీలకు వచ్చిన మంచి అవకాశం అని, కలిసికట్టుగా ఉండి కాసాని జ్ఞానేశ్వర్ముదిరాజ్ను గెలిపించుకోవాలన్నారు. బీసీలు సంబరం చేసుకునే రోజు కేసీఆర్ మనకు కల్పించారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు గౌరవం దక్కిందన్నారు. లీడర్లు పార్టీలు మారినంత మాత్రన ఏం కాదని, నాయకులు పటిష్టంగా ఉన్నారని, కాసానిని గెలిపించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో బీసీ నాయకులు ఊరడి నర్సింలు, కసిరె వెంకటేశ్, కుర్వ మల్లేష్, దండు సత్తి, శంకరయ్య, కుమార్, మహేష్, మహేందర్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## హత్య కేసును ఛేదించిన కడ్తాల్ పోలీసులకు డిసిపిచే రివార్డులు



కడ్తాల్, మేజర్న్యూస్ (మే 09): కడ్తాల్ మండలం మక్త మాధారం గ్రామ శివారులో ఇటీవల చోటుచేసుకున్న ఒక వ్యక్తి హత్యకేసును చాకచక్యంగా ఛేదించిన కడ్తాల్ పోలీసులను శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, షాద్నగర్ ఏసిపి రంగస్వామిలు అభినందించారు. ఈ మేరకు గురువారం కడ్తాల్ పోలీస్స్టేషన్లో నిర్వహించిన కార్యక్రమంలో హత్యకేసులో నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడంలో కీలకభూమిక పోశించిన సి.ఐ శివప్రసాద్, ఎస్.ఐ వరప్రసాద్, పోలీస్ సిబ్బందిని రివార్డులతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 09):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం జోరుగా సాగుతుందన్నారు రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్. లోక్ సభ ఎన్నికలలో భాగంగా చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రజలకు సూచించారు. రాబోయే ఎన్నికలలో చేయి గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డిని మరోసారి ఎంపీగా గెలిపించాలని శ్రీరామ కాలనీ కాలనీ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి నరసింహ, ఆవారి రమేష్, బిక్షపతి, జి రమణని, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

## ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేసిన విశ్వహిందూ పరిషత్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా హిందుత్వంపై.. హిందూ విశ్వాసాలపై.. హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుడు, సీతామాతలపై విమర్శలు గుప్పించడాన్ని విశ్వహిందూ పరిషత్ తప్పుపడుతోంది. ఇటీవల తుక్కుగూడ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అయోధ్య శ్రీరామ జన్మభూమి అక్షింతలను అవమానపరిచారని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేసింది. విశ్వహిందూ పరిషత్ వాళ్లు పంచిన అక్షింతలు అయోధ్య నుంచి వచ్చినవి కాదని, అవి కంట్రోల్ బియ్యంతో తయారుచేసి పెంచారుఅని ఆరోపించడాన్ని వ్యతిరేకించింది. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రాధాన్యమిస్తూ.. ముస్లిం, క్రైస్తవుల మెప్పు కోసం ప్రయత్నం చేసిన రేవంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. గురువారం సాయంత్రం బి ఆర్ కే భవన్ లో తెలంగాణ ఎన్నికల అధికారి వికాస్ రాజు గారిని కలిసి వి.హెచ్.పి నేతలు ఫిర్యాదు చేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మాట్లాడుతూ .. జై శ్రీరామ్ అంటే ఉద్యోగం వస్తుందా..? పొలాలకు నీరు వస్తాయా..? అంటూ వ్యంగంగా ఎగతాళి చేశారని ఎన్నికల అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ కూడా విచక్షణ కోల్పోయి హిందుత్వంపై దూషణలు చేస్తున్నారని వివరించారు. హిందూ దేవి దేవతలను దూషించే నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకొని, రాజ్యాంగ విలువలను కాపాడాలని విశ్వహిందూ పరిషత్ నేతలు ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువచ్చారు. అత్యంత భక్తిశ్రద్ధలతో, పవిత్రతతో అయోధ్య శ్రీ రాముల వారి అక్షింతలు పంపిణీ చేశామని.. హిందువులందరూ ఇష్టంగా వాటిని పూజించారని గుర్తు చేశారు. అయితే హిందుత్వం బలపడడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు పోటీపడి అయోధ్య రామ జన్మభూమి ప్రాణప్రతిష్ట కార్యక్రమం, శ్రీరామనవమి వేడుకలు, హనుమాన్ జయంతి శోభాయాత్రలపై విమర్శలు చేయడాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందని.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయంగా ఏమైనా ఆరోపణ చేయాల్సి ఉంటే రాజకీయంగా చూసుకోవాలి కానీ, పార్టీలకు అతీతంగా ప్రతి హిందువు ఆరాధించే దైవాన్ని దూషిస్తే చూస్తూ ఊరుకోమని వికాస్ రాజ్ దృష్టికి తీసుకువచ్చారు. విషయాలను సావధానంగా విన్న ఎన్నికల అధికారి సానుకూలంగా స్పందించారు. అన్ని విషయాలు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకుంటానని విశ్వహిందూ పరిషత్ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పండరీనాథ్ , ఉపాధ్యక్షులు శ్రీ జగదీశ్వర్ , సహకార్యదర్శి శ్రీ రావినూతల శశిధర్ , ప్రచార ప్రముఖ్ శ్రీ పగుడాకుల బాలస్వామి , ధర్మ ప్రసార్ ప్రాంత సహ ప్రముఖ్ శ్రీ సుభాష్ చందర్ , బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ శివ రాములు లు పాల్గొన్నారు.

## సీఎం రేవంతడ్డి ప్రజా పరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సీఎం రేవంతడ్డి ప్రజాపరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, 100రోజుల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసి పేదలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్, మల్లంపేట్, బోరంపేట్, దుండిగల్, గాగిల్లాపూర్, బహదూర్ పల్లి, దూలపల్లి కొంపల్లిలలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, జోత్స్నా శివారెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. కాంగ్రెస్ స్ట్రీట్ కార్నర్ సమావేశాలకు పెద్ద ఎత్తున ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చారు. యువకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ బైక్ ర్యాలీతో తరలివచ్చి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతమ్మకి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఓటర్లను అభ్యర్తించారు. పదేళ్లపాటు తెలంగాణ ప్రజలని బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు మోసం చేస్తున్నాయని, బీఆర్ఎస్ బిజెపి పార్టీలకు తెలంగాణ ప్రజలను ఓటు హక్కు అడిగే అర్హత లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత మిగతా హామీలను కూడా అమలు చేసి తీరుతామని అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆదర్శ మున్సిపాలిటీలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాము గౌడ్, బొంగునూరి కిషోర్ కుమార్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, బైరి ప్రశాంత్ గౌడ్, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం రైతు బజార్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదం

## బస్సు చక్రాల కింద పడి మహిళ మృతి

## ట్రాఫిక్ ఇబ్బందులే కారణమంటున్న స్థానికులు



వనస్థలిపురం,మేజర్ న్యూస్: వనస్థలిపురం రైతు బజార్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాద వశాత్తు ఆర్టీసి బస్సు చక్రాల కింద పడ్డ మహిళ అక్కడక్కడే మృతి చెందింది. ప్రమాదానికి ట్రాఫిక్ ఇబ్బందులే కారణమని స్థానికులు వాపోయారు. సంఘటనకు సంభందించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ..భాగ్యలత రాఘవేంద్రనగర్ కాలనీ ఫేస్–2 కు చెందిన ఎస్ మట్టపల్లి ఎస్ ప్రమీల (52) భార్యాభర్తలు టిఎస్ 07 6657 స్కూటీపై గురువారం సాయంత్రం వనస్థలిపురం మీ సేవ కేంద్రంలో ఆధార్ – పాన్ కార్డు అనుసంధానం కోసం వచ్చారు. తిరిగి కాలనీకి వెల్లే క్రమంలో వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వనస్థలిపురం రైతు బజార్ చౌరస్తాలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండడం అక్కగే టర్నింగ్ ఉండడంతో వారి స్కూటీకి అడ్డుగా మరో వాహనం వచ్చి వారి స్కూటీని స్వల్పంగా ఢీ కొట్టింది దీంతో స్కూటీ వెనకాలే కూర్చున్న ప్రమీల రోడ్డుపై పడింది. ఆ వెనుకే వచ్చిన హయత్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు ఎపి 11 జడ్ 7592 ప్రమీల తలపై నుంచి వెల్లింది. దీంతో ప్రమీల అక్కడికక్కడే మృతి చెందింది. డ్రైవర్ నిర్లక్ష్యం మూలంగానే ప్రమీల మృతి చెందిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నిరయ్యారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. **ప్రమాదానికి ట్రాఫిక్ ఇబ్బందులే కారణం : స్థానికులు ..** ప్రమాదానికి ట్రాఫిక్ ఇబ్బందులే కారణమని స్తానికులు వాపోయారు. వనస్థలిపురం రైతు బజార్ ప్రాంతం మొత్తం ఫుట్ పాత్ ఆక్రమణలతో నిండి పోయిందని, దీంతో పాటు అక్కడ ఉన్న వ్యాపార సముదాయాలకు పార్కింగ్ సౌకర్యాలు లేక పోవడం, రైతు బాజర్ ముందు ఉన్న తోపుడు బండ్లతో పాటు తోపుడు బండ్ల ముందు పూల కొట్టు వాటి ముందు వాహనాల పార్కింగ్ మూలంగా నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు తెలిపారు. దీని ద్వారా వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతున్నాయని, వనస్థలిపురం, హయత్‌నగర్, బిఎన్‌రెడ్డినగర్ శివారు కాలనీలకు వెల్లే ప్రధాన రహదారి కావడం, ఫుట్ పాత్‌లు ఆక్రమణలకు గురి కావడం మూలంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు ఆరోపించారు. ఈ ప్రాంతంలో ఉన్న చిరు వ్యాపారులను ఇక్కడ నుంచి మరో ప్రాంతానికి తరలించాలని లేని పక్షంలో రైతు బజార్ ప్రహారీ ల వద్ద మాత్రమే చిరు వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని రోడ్డు మధ్యలో ఉన్న తోపడు బండ్లను తొలగించి రహదారిని విస్తరించాలని కాలనీల వాసులు కోరుతున్నారు.

# జోరుగా కాంగ్రెస్ పార్టీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు... ర్యాలీలు



దుండిగల్ మేజర్ న్యూస్ : నాలుగు రోజుల్లో పోలింగ్ జరుగనుంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలు జోరందుకున్నాయి. జోరుగా కాంగ్రెస్ పార్టీ స్ట్రీట్కార్నర్ మీటింగ్లు... ర్యాలీలు నిర్వహిస్తూ ఓటర్లను తమ వైపుకు ఆకట్టుకుంటున్నారు. గురువారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిలతో కలసి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డిల అధ్యక్షతన మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ బైక్ ర్యాలీగా కుత్బుల్లాపూర్ నియోజికవర్గం ఆయా ప్రాంతాల మీదుగా కొంపల్లి వరకు రోడ్ షో, కార్నర్ మీటింగ్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరీ వెంగయ్య చౌదరీ, కోలన్ వీరేందర్ రెడ్డి, గంగేయ్యేల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, వాణి స్టీఫెన్ పాల్,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి,తులసి అశోక్, సురేంద్ర కుమార్ యాదవ్, శ్రీనివాసరావు, కోలన్ బాల్రెడ్డి, పందిరి మధుసూదన్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ఎన్ఎంసి మహిళా ప్రెసిడెంట్ కడియాల ఇందిరా, వైస్ ప్రెసిడెంట్ గిరిజకుమారి, జెనరల్ సెక్రెటరీ యశోద, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, సభ్యులు, సంక్షేమ సంఘం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072